క్లుప్తంగా

పీసీసీ చీఫ్‌ను కలిసిన శ్యాం బాబు



పీసీసీ చీఫ్‌తో మున్సిపల్ లీగల్ అడ్వకేట్ ముత్యాల శ్యాం బాబు

సాక్షి ప్రతినిధి, నిజామాబాద్ : పీసీసీ చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్‌ను మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ శ్యాంబాబు హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం గాంధీభవన్‌లో స్టేట్ లీగల్ సెల్ వైస్ చైర్మన్ దయాకర్‌గౌడ్, టీపీసీసీ క్రమశిక్షణ సంఘం సభ్యుడు జి.వి రామకృష్ణతో కలిసి వెళ్లారు.. తనను మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

లయన్స్‌క్లబ్ చైర్మన్‌గా అవన్‌కుమార్



నిజామాబాద్‌నాగారం: జిల్లాలోని నాలుగు లయన్స్ క్లబ్‌లకు జోన్ చైర్మన్‌గా నగరానికి చెందిన లయన్స్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ పూర్వ అధ్యక్షుడు కాలేరు అవన్ కుమార్‌కు లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ అమర్నాథ్‌రావు సోమవారం నియామకపత్రం అందజేశారు. ఈ మేరకు జిల్లాలోని లయన్స్ క్లబ్ ఆఫ్ తెలంగాణ, నిజామాబాద్, డైమండ్, సెంట్రల్ క్లబ్‌లకు అవన్ కుమార్ జోన్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. లయన్స్ సేవలను మరింత విస్తృత పరుస్తానని అవన్‌కుమార్ పేర్కొన్నారు.

జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపిక



ఎంపికైన జశ్విత

సిరికొండ: జాతీయ స్థాయి హాకీ పోటీలకు తూంపల్లి గ్రామానికి చెందిన క్రీడాకారిణి బైకన్ జశ్విత ఎంపికైనట్లు జెడ్పీహెచ్‌ఎస్ పీడీ సడాక్ నగేశ్ సోమవారం తెలిపారు. తెలంగాణ హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపులో ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. జార్ఖండ్ రాష్ట్రంలో జూలై 03 నుంచి 08 వరకు జరగనున్న జాతీయ స్థాయి సబ్ జూనియర్ పోటీల్లో జశ్విత పాల్గొననున్నట్లు పీడీ తెలిపారు. జశ్విత జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వడంపై ఎంఈవో రాములు, ఇన్‌చార్జి హెచ్‌ఎం మనోహర్, జిల్లా హకీ అసోసియేషన్ అధ్యక్షుడు విశాఖ గంగారెడ్డి, కార్యదర్శి రమణలు హర్షం వ్యక్తం చేశారు.

ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి



ధర్నా నిర్వహిస్తున్న ఏఐఎస్‌ఎఫ్ నాయకులు

నిజామాబాద్‌అర్బన్ : ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని, అధిక ఫీజు వసూలు చేస్తున్న నారాయణ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్‌ఎఫ్) నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పాఠశాల ఎదుట వారు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు రఘురాం, అంజలి మాట్లాడారు. ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కుషాల్, నాయకులు నవీన్ కృష్ణ, లక్ష్మణ్, రమేష్, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం తూకంలో అక్రమాలపై అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు



వినతిపత్రం అందజేస్తున్న రైతులు

నిజామాబాద్‌అర్బన్: వరి ధాన్యం తూకంలో రైస్‌మిల్ యాజమానులు అక్రమాలకు పాల్పడినట్లు భారతీయ కిసాన్‌సంఘ్ జిల్లా కమిటీ ఆరోపించింది. ఈ మేరకు సోమవారం అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ ఫిర్యాదు చేశారు. మోపాల్ మండలం సిర్‌పూర్ గ్రామం రైతులు యాసంగి ధాన్యం కొనుగోలు సమయంలో అకాల వర్షాలు కురిస్తాయి. అప్పటికే ధాన్యం విక్రయించిన రైతులు ధాన్యంను లారీల్లో రైస్‌మిల్లులకు తరలించారు. 745 వరి ధాన్యం బస్తాలు అమ్మితే 560 బస్తాల ధాన్యం మాత్రమే అమ్మినట్లు ట్రాక్‌షీట్‌లో చూపించారని రైతులు వాపోయారు. విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని వారు పేర్కొన్నారు. భారతీయ కిసాన్ సంఘ జిల్లా అధ్యక్షుడు సాయిరెడ్డి, కోశాధికారి భూమారెడ్డి, నగర అధ్యక్షులు దశరత్‌రెడ్డి, కార్యవర్గ సభ్యుడు గంగారెడ్డి, సిర్‌పూర్ గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

వనమహోత్సవానికి సర్వం సిద్ధం

- ధర్పల్లి మండలంలో లక్షా 76 వేల మొక్కలు నాటాలని లక్ష్యం
- ఒక్కో నర్సరీలో 8 వేల వరకు మొక్కల పెంపకం
- గ్రామంలో గుంతలుతీసే ప్రక్రియ షురూ



గుంతలు తీస్తున్న ఉపాధి కూలీలు



హోన్నాజీపేట్ నర్సరీలో పెరిగిన మొక్కలు

ధర్పల్లి: పచ్చదనాన్ని పెంచేందుకు ఏటా వనమహోత్సవం కార్యక్రమాన్ని అధికారులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది వానాకాలంలో మొక్కలు నాటేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణాలు, పల్లెల్లో పచ్చదనం పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏటా మొక్కలు పెంచే కార్యక్రమాన్ని చేపడుతోంది. ఇందులో భాగంగానే ఈ ఏడాది కూడా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు. గత ప్రభుత్వం తెలంగాణ హరితహారం పేరుతో నాటిన మొక్కలు పెరిగి చెట్లుగా ఎదగడంతో గ్రామాల్లో పచ్చదనం కనువిందు చేస్తోంది. పల్లెల్లో, రహదారుల వెంట నాటిన మొక్కలు నీడనిస్తున్నాయి. ఇదే కార్యక్రమాన్ని ప్రస్తుత ప్రభుత్వం వన మహోత్సవం పేరుతో మొక్కలను నాటుతున్నారు. ఈ క్రమంలో జూలైలో మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు.

22 జీపీల్లో..

ఈ ఏడాది కూడా వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు నర్సరీలు లో పెంచిన మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. వర్షాలతో పాటు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే జూలై మొదటి వారంలో మొక్కలు నాటేందుకు సంబంధిత అధికారులు సమాయత్తమవుతున్నారు. ధర్పల్లి మండలంలోని 22 జీపీల్లో మొక్కలు పెంచేందుకు 21 నర్సరీలను ఏర్పాటు చేశారు. ఒక్కొక్క నర్సరీలో 8 వేల మొక్కల చొప్పున మండలంలో మొత్తం 1 లక్ష 76 వేల మొక్కలను గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా నర్సరీలో మొక్కలను పెంచారు. లక్ష్యానికి అనుగుణంగా అన్ని గ్రామాల్లో మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను ఇప్పటికే అధికారులు గుర్తించి గ్రామాల్లో గుంతలు తీసే ప్రక్రియను షురూ చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటనున్నారు.

ఇళ్లల్లో పెంచేందుకు వీలుగా

గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలో ఇళ్లల్లో పెంచేందుకు వీలుగా గులాబీ, మల్లె, జామ, దానిమ్మ, తులసి, ఉసిరి, నిమ్మ, బొప్పాయి, అల్లనేరేడు, ఆకాశమల్లి వంటి 20 రకాల మొక్కలతోపాటు ఇతర ప్రదేశాల్లో నాటేందుకు ఈత, తాటి మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉన్నాయి.

ప్రతి గ్రామానికి పంపిణీ చేస్తాం



ప్రతి గ్రామంలో మొక్కల పంపిణీకి ఏర్పాట్లు సిద్ధం చేశాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు వర్షాలు పడగానే జూలై మొదటి వారంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపడతాం. ప్రతి గ్రామంలో ఇచ్చిన లక్ష్యం మేరకు మొక్కలను నాటిస్తాం.

– బాలకృష్ణ, ఎంపీడీవో, ధర్పల్లి

టీచర్‌ను సన్మానించిన పూర్వ విద్యార్థులు



నిజామాబాద్‌అర్బన్ : నగరంలోని మోడ్రన్ పబ్లిక్ స్కూల్‌లో హెచ్‌ఎంగా పనిచేస్తున్న సురేందర్ సోమవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా 1990–91 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ధాత్రిక రమేష్, శ్రీహరి శర్మ, గోపికృష్ణ, మొక్కపాటి మధు, సత్యనారాయణ,స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.

టెక్సాస్ యూనివర్సిటీలో తెయూ అధ్యాపకురాలి ప్రసంగం



వీసీ ప్రొఫెసర్ యాదగిరిరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి, ఆర్ట్స్ డీన్ లావణ్య, ప్రిన్సిపాల్ మామిడాల ప్రవీణ్, ఉర్దూ విభాగం అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

తెయూ(డిచ్‌పల్లి): అమెరికాలోని టెక్సాస్ యూనివర్సిటీ ఆస్టిన్‌లో నిర్వహించిన అంతర్జాతీయ వర్క్‌షాప్‌లో తెలంగాణ యూనివర్సిటీ ఉర్దూ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ గుల్–ఏ–రాణా తన ప్రసంగంతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఆమె ముజ్జ బా హుస్సేన్‌తో సహా ఉర్దూ వినోదం, హాస్య సాహిత్యంపై చేసిన ప్రసంగం విద్యావేత్తలు, పీహెచ్‌డీ విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంది. ప్రొఫెసర్ అక్బర్ హైదర్, ప్రఖ్యాత కవయిత్రి ఇశ్రాత ఆఫ్రిన్, ఇతర పండితులు హైదరాబాద్‌లో ఉర్దూ భాష స్థితిగతులపై ప్రసంగించారు. టెక్సాస్ యూనివర్సిటీ వర్క్‌షాప్‌లో పాల్గొన్న గుల్–ఏ–రాణాను తెయూ

మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి



మొక్కలు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో

డిచ్‌పల్లి: పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ కోసం ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద 6 మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని డిచ్‌పల్లి ఎంపీడీవో బుక్య లింగం నాయక్ సూచించారు. సోమవారం మండలంలోని ఘన్‌పూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పలువురు మహిళలకు మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ నర్సరీలో 10వేల మొక్కలు ఉండగా అందులో గ్రామంలోని ఇంటికి 6 మొక్కల చొప్పున 6,626 మొక్కలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మిగిలిన గ్రామాల్లో ఇలాగే ఇంటికి ఆరు మొక్కలు పంపిణీ చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్,సిబ్బంది,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జీపీ నిర్మాణ పనులకు భూమిపూజ



భూమి పూజ చేస్తున్న నాయకులు

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి మండలం అమృతాపూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు సోమవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న జీపీ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి నూతన భవనం నిర్మాణం కోసం రూ.20లక్షలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. భవన నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్యాంసన్, ధర్మాగౌడ్, గంగాధర్‌గౌడ్, నర్సయ్య, బాలయ్య, కృష్ణ, పీఆర్ ఏఈ శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి భూలక్ష్మి, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు వితరణ

జక్రాన్‌పల్లి: మండలంలోని కొలిప్యాక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జానకంపేట్ కు చెందిన అగ్గు వంశీ ఆర్థిక సహాయంతో సోమవారం విద్యార్థులకు నోటు పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిరిల్ రావు గారు, రిటైర్డ్ ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎం జంగం అశోక్ , ఉపాధ్యాయులు వినోద్, గంగాధర్, వెంకటరమణ, కష్ణ వరప్రసాద్, దినేష్, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

వరినాట్లలో పశ్చిమబెంగాల్ కూలీలు

ధర్పల్లి: మండలంలో వరి సాగు పనులు జోరుగా కొనసాగుతున్నాయి. రామడుగు, మైలారం, దుబ్బాక, ధర్పల్లి, హోన్నాజీపేట్ గ్రామాల్లో ఇప్పటికే వరినాట్లు ప్రారంభమయ్యాయి. స్థానికంగా కూలీల కొరత అధికంగా ఉండడంతో ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీలు (మగ) వరి నాట్లు వేసేందుకు ఇక్కడికి వలస వస్తున్నారు.హోన్నాజీపేట్ గ్రామ శివారులో పశ్చిమ బెంగాల్ చెందిన కూలీలు వరి నాట్లు వేస్తున్నారు. ఎకరాకు రూ. 4000 నుంచి రూ.4500 వరకు వరి నాట్లు వేయడానికి రైతులు వీరికి చెల్లిస్తున్నారు. రోజువారీగా ఐదు నుంచి ఆరు ఎకరాల వరకు నాట్లు వేస్తున్నారు.

రేపటి నుంచి డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ కళాశాలల బంద్



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

నిజామాబాద్‌అర్బన్: రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 2, 3, 4 తేదీల్లో 72 గంటల పాటు డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, ప్రొఫెషనల్ కళాశాలల బంద్ చేపట్టినట్లు పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బంద్‌కు పిలుపునిచ్చినట్లు తెలిపారు. విద్యార్థులు, కళాశాలల యాజమాన్యాలు సహకరించి బంద్‌ను విజయవంతం చేయాలన్నారు.ఈమేరకు సోమవారం నగరంలోని నీలం రామచంద్ర్య భవన్‌లో బంద్‌కు సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. నాయకులు నిఖిల్, దేవిక, సాయి కిరణ్, దుర్గా ప్రసాద్, రాజు పాల్గొన్నారు.

బీఎస్పీ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా నీరడి లక్ష్మణ్



నిజామాబాద్‌నాగారం: బహుజన్ సమాజ్ పార్టీ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా నీరడి లక్ష్మణ్ నియమితులయ్యారు. ఈ నెల 28న ఆయన బీఎస్పీలో చేరారు. రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు ఎస్ పాండు నీరడి లక్ష్మణ్‌ను నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించారు. నియోజకవర్గంలో బీఎస్పీ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు.

పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ
- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



లబ్ధిదారుడికి చెక్కును అందిస్తున్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

నిజామాబాద్‌అర్బన్ : పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. సోమవారం ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో 27మంది బాధితులకు రూ.16 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ..అర్హులకు ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు అందిస్తామన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను షబ్బీర్ అలీ అందించారు. అర్బన్ నియోజకవర్గంలో 1300 మంది లబ్ధిదారులను ఎంపిక కాగా, త్వరలోనే ఇంకా 2200 మంది లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ నాయకులు షబ్బీర్ అలీకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్, బొర్రా నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం గత రెండేళ్లుగా రూ. 300 కోట్లు చెల్లించడంలేదన్నారు. దీంతో దళిత గిరిజన విద్యార్థుల చదువుకు కోత పడే అవకాశం ఉందన్నారు. నగరంలోని ఇంపీరియల్ గార్డెన్‌లో షాహిన్ కాలేజ్ విద్యార్థుల సన్మాన కార్యక్రమంలో షబ్బీర్ అలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ముస్లింల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. షాహిన్ కాలేజీలో 22 మంది విద్యార్థులకు 4 శాతం రిజర్వేషన్ ద్వారా ఎంబీబీఎస్ సీట్లు సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు చేసిన ఘనత ఉందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, షాహిన్ కాలేజీ యాజమాన్యం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి



ఎమ్మెల్యే భూపతిరెడ్డిని సన్మానిస్తున్న రజక సంఘం నాయకులు

నిజామాబాద్ రూరల్: అన్ని వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను జక్రాన్‌పల్లి మండల రజక సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. మండలంలోని అర్గుల్ గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణకు రావాలని వారు ఎమ్మెల్యేను ఆహ్వానించారు. కార్యక్రమంలో రజకసంఘం మండల అధ్యక్షుడు చిన్నరెడ్డి, ఉపాధ్యక్షుడు సుధాకర్, సభ్యులు ప్రభాకర్, గంగాధర్, నారాయణ, జైపాల్. మైపాల్, రాజు, శివకుమార్, శ్రీనివాస్, స్వామి, నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

నిజామాబాద్ సిటీ: కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిజామాబాద్ పర్యటనలో వామపక్ష పార్టీ, ప్రజా సంఘాల నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను ధర్నాచౌక్ వద్ద దహనం చేశారు. సోమవారం ఎన్టీఆర్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. ముందస్తు పేరుతో అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్లలో నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎలాంటి ఆందోళనలకు, నిరసనలకు పిలుపు ఇవ్వకున్నా ముందస్తు పేరుతో అరెస్టులు చేయడం అన్యాయమన్నారు. ఇది వ్యక్తిగత స్వేచ్ఛను హరించడమే అవుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రముఖులు జిల్లా పర్యటనకు వచ్చినప్పుడల్లా ఇలా ముందస్తు పేరుతో అరెస్టులు చేయడం పోలీసులకు పరిపాటిగా మారిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. అమిత్ షా జిల్లా పర్యటనతో ప్రజలకు, రైతులకు ఎలాంటి లబ్ధి చేకూరలేదన్నారు. పసుపు బోర్డుకు అధికారులను, సిబ్బందిని, నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో నాయకులు కృష్ణ, ఎం నరేందర్, డి రాజేశ్వర్, కె గంగాధర్, ఎం సుధాకర్, డి కిషన్, కె గణేశ్, కిషన్, సజన్,గంగాధర్ చరణ్,సంతోష్,లక్ష్మి,వసంత్, సాయిలు,నరేశ్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

నిర్బంధ అరెస్టులు సరికాదు



మాట్లాడుతున్న రమేశ్ బాబు

నిజామాబాద్ సిటీ: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇందూరు పర్యాటన సందర్భంగా సందర్భంగా వామపక్ష నేతల గృహనిర్బంధం, అరెస్టులు సరికాదని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్ బాబు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీ అర్వింద్ పెండింగ్ రైల్వే లైన్ పనులకు నిధులను కేంద్రం నుంచి తీసుకురాలేదన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని తిరిగి ఓపెన్ చేస్తానని చెప్పిన మాట ఇప్పటికీ నెరవేరలేదన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలో లక్కంపల్లి సేజ్ కోసం 500 ఎకరాల భూమిని సేకరించిన ఒక్క పరిశ్రమను తీసుకురాలేదన్నారు. ఈ సమావేశంలో నాయకులు వెంకటేశ్, నాగన్న, నన్నేసాహెబ్, జంగం గంగాధర్, కొండ గంగాధర్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	98,400	వెండి(కిలో)	1,10,500
22 క్యారెట్స్	90,835		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	క్యాప్సికం	50	90
బెండకాయ	30	50	గాజరుగడ్డ	30	60
బీరకాయ	30	50	పచ్చిమిర్చి	50	80
దొండకాయ	20	40	దోసకాయ	20	40
బీర్నిసుకాయ	70	100	ఆలుగడ్డ	30	50
కాకరకాయ	30	50	గోబిగడ్డ	15	30
వంకాయ	30	60	గోబిపువ్వు	20	40
పాలకూర	80	120	బీట్‌రూట్	30	60
మెంతికూర	60	100	కరివేపాకు	40	60
కొత్తిమీర	30	50	చామగడ్డ	30	50
పుదీనా	60	90	చిక్కుడుకాయ	40	70

–సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 కన్నప్ప-10.40,3.40,7.10, 10.35
- స్క్రీన్-2 కుబేర(తెలుగు)-10.30, 1.55
- మార్గన్(తెలుగు)-5.25, 10.50
- స్క్రీన్-3 కన్నప్ప(తెలుగు)-12.25
- కుబేర(తెలుగు)-3.50, 7.15, 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 కన్నప్ప(తెలుగు)-11.20, 3.00, 6.40, 10.20
- స్క్రీన్-2 కుబేర(తెలుగు-11.40, 3.20, 7.00, 10.40
- స్క్రీన్-3 ఎఫ్ వన్ (తెలుగు)-10.05,1.20
- మార్గన్(తెలుగు)-4.35
- ఎఫ్ వన్ (ఇంగ్లిష్)-7.25, 10.40
- స్క్రీన్ -4 సితారే జమీన్ పర్ (హిందీ)-10.10, 4.30, 10.50
- మా (హిందీ)-1.35, 7.55

విజయ్ కుబేర దేవి కన్నప్ప

నటరాజ్ మా (హిందీ) లలితామహల్ మార్గన్

సంక్షిప్తం

బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను విడుదల చేయాలి

నిజామాబాద్‌అర్బన్: జిల్లావ్యాప్తంగా బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను విడుదల చేయాలని యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ద సూరి ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులకు చేయూతనందించడానికి తెచ్చిన ఈ పథకానికి నిధులు రాకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే నిధులను విడుదల చేయాలన్నారు.

సారంగపూర్ చక్కెర ఫ్యాక్టరీ తెరిపించాలి

నిజామాబాద్ సిటీ: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సారంగాపూర్‌లోని సహకార చక్కెర ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని చెరుకు ఉత్పత్తిదారుల సంఘం కన్వీనర్ ఆకుల పాపయ్య డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాకు ఇటీవల ఎన్‌సీఎస్ఎఫ్ సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీని తెరిపించాలని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి వినతిపత్రం ఇవ్వడం అభినందనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం చెరుకుకు టన్నుకు రూ.4వేల ధర ప్రకటించి రైతులను ప్రోత్సహించాలన్నారు. ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య, నాయకులు కొట్టె గంగాధర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వారాహిమాత నవరాత్రి ఉత్సవాలు



నిజామాబాద్ రూరల్:నగరంలోని అమ్మ వెంచర్‌లో గల వారాహిమాత ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. సోమవారం భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచాల జ్ఞానేంద్ర గుప్తా భక్తులు పాల్గొన్నారు.

6న ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని శివాజీనగర్‌లోగల వైశ్య ఉన్నత పాఠశాల మాణిక్‌భవన్‌లో ఈనెల 6న ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, కార్యవర్గ ఎన్నికలు నిర్వహించనున్నట్లు అధ్యక్ష అభ్యర్థి అర్వపల్లి పురుషోత్తం గుప్తా అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని ఆర్యవైశ్యులంతా తనకు మద్దతు తెలిపి, ఓటు వేయాలని, అలాగే తమ ప్యానెల్ సభ్యులను కూడా గెలిపించాలని కోరారు.

తహసీల్దార్‌ను కలిసిన డీఎస్పీ నాయకులు

ధర్పల్లి: ధర్పల్లి తహసీల్దార్‌గా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన శాంతను ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో డీఎస్పీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్, మండల అధ్యక్షులు మహిపాల్, నాయకులు కిషన్ గంగాధర్ , శ్రీకాంత్ ,చంటి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ కాసర్ల కృషి అపూర్వం

నిజామాబాద్ రూరల్:జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా వరల్డ్ చారిటీ వెల్ఫేర్ సంస్థ వారిచే గౌరవింపబడిన డాక్టర్ కాసర్ల అపూర్వమని ప్రముఖ సామాజిక ఆధ్యాత్మికవేత్త రాజ్‌కుమార్ సుబేదార్ అన్నారు. సోమవారం తెలుగు వెలుగు సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో అధ్యక్షులు చంద్రశేఖర్ అధ్యక్షతన సంస్థ కార్యాలయంలో డాక్టర్ కాసర్ల అభినందన సభ నిర్వహించారు. ఈసభలో సుప్రసిద్ధ కవులు డాక్టర్ గణపతి, అశోక శర్మ, మహేశ్ బాబు,వి.పి. చందన్ రావు, సూర్య ప్రకాశరావు, డాక్టర్ గంట్యాల ప్రసాద్, కందకుర్తి ఆనంద్, చింతల శ్రీనివాస్ గుప్త తదితరులు పాల్గొన్నారు.